# టిప్ ....

రచన :
శ్రీ ఎస్. అచ్చిబాబు బి కాం.

కుమార్ నేను టిఫిన్ చేసి కాఫీ త్రాగిబయలు దేరుదామను కుంటున్నాము. ఇంతలో సప్లయర్ సాసర్ లో బిల్లు పెట్టి తెచ్చాడు. ఐదు రూపాయల నోటుతీసి ఆ సాసర్ లోనే వేసాను. మిగిలిన చిల్లర తెచ్చాడు. అలవాటుగా చెయ్యి ఊపాను. ఆ భాషకు అర్థము తెలిసినట్లుగా సంతోషముతో జేబులో వేసుకన్నాడు. ఆ సమయములో అతని కన్నులలో కనిపించే ఆనంధానికై అన్వేషిస్తున్నాను నేను. ఇదేమి అర్థముకాని నా మిత్రుడు చిత్రముగా చూస్తున్నాడు, మావైపు.

క్లాసులో లెక్చరర్ చెప్పేపాఠము అర్థము కాని విధ్యార్థి!, లెక్చరర్ తనవైపు చూడగానే దొరికిన అవకాశము వదులుకో నేందుకు ఇష్టము లేనట్లుగా నన్ను లెక్చరర్ను చేసి తను విధ్యార్థిగా మారాడు కుమార్. ఆ సప్లయర్ చరిత్రను ప్లాష్ బాణిలో చెప్పాను. అయనను భేతాళకథలో పట్టువదలని విక్రమార్కుడిలాగ నన్ను ప్రశ్నించాడు. 'నిజముగా ఆభాస్కర్ బి. యే చదివాడంటవా! లేక నీ కన్నులను కట్టాడంటావా! అందరిని బుట్టలో పెట్టే నీవు కూడ అతని బుట్టలో పడ్డావా!' అని. నాకు కుమార్ మిద, వాడి తెలివి తేటల మిదా అసహ్యాము వేసింది. దానికి కోపము అనే మేలి ముసుగు వేసి క్రిందనున్న బల్లపై చూసాను.

'ఇన్నాళ్ళ నాస్నేహములోను నానుంచి తెలుసుకున్నది ఇదేనా! ఏ విషయమైన పూర్తిగా నా కళ్ళతో చూసిగాని బయటకు చెప్పేనా!' అన్నాను.

అందుకు భయపడి కాదు 'ఏదో కాలక్షేపానికి ఎత్తేనురా బాబు వాడి విషయము. అయనా వాడి విషయము మనకెందుకు' అంటు నా మూడ్ మార్చడానికి వాళ్ళక్లాసులో లెక్చరర్ వేసిన జోక్ వేసి నన్ను నవ్వించాడు.

శిఖండిని అడ్డుపెట్టి భీష్ముని చంపిన గాండీవిలా, నా కోపమును నానుంచి తరిమివేసాడు ఆరోజుకి ఆ భాస్కర్ పై చర్చ వాయిదా వేసీసాను. పరీక్షలు వచ్చినందున వీలు చిక్కక. నేను మా కుమార్గాడు నెలరోజుల నుంచి ఆ హోటలుకి వెళ్ళ లేదు. పరీక్షలు అయింతరువాత జైలు నుండి విడుదల అయిన ఖైదీల్లాగ ఊరిలో పడ్డాము. అలవాటుగా భాస్కర్ లైన్లో కూర్చున్నాము. భాస్కర్ ఎక్కడ కనిపించ లేదు. ఇంతలో ఎవరో కొత్త కుర్రాడు వచ్చి-

'ఏం కావలండి మీకు' అన్నాడు. టిఫిన్ కు ఆర్డరిచ్చి అక్కడ ఖాళిగా నిల్చొని ఉన్న అయ్యరుని పిలిచాను. మా ముందు కూర్చున్నాడు ఆ అయ్యరు.

'ఏం సార్! ఈ మధ్య బొత్తిగా సల్లపూసఐ పోయారు, మా హోటలు మీద మా మీద శీత కన్ను వేసేసారు', అన్నాడు తన వ్యాపార ధోరణిలో.


అందుకు చెప్పే ఓపిక లేని పేమంటులాగ 'అది సరే గాని ఈ లైన్లో పనిచేసే, సప్లయర్ భాస్కర్ ఏమయ్యాడు' అడిగాను ఆ అయ్యరును.

అందుకు జవాబుగా రెండు నిముషములు


V.S.G

PISTON PUMP

**SOLVE YOUR**
WATER PROBLEM
WITH
**"VSG"**
MOTOR PUMPS



Manufacturers of:
★ SINGLE PHASE MOTORS ★ DOMESTIC PUMPS
★ PISTON TYPE PUMPS ★ JET PUMPS AND
★ MONOBLOCS



FOR PARTICULARS :--
Phone : 33798

**V. S. G. Engineering Industries**
Krishnarayapuram Road,
Ganapathy, Coimbatore - 641 006.

మానము రాజ్యము ఏలింది మా ముగ్గురి మధ్య

మాకు మారెగాడు కోర్టులో వాయింటు దొరికిన లాయర్లా 'ఏం అయిందండి?'

ఏం పట్టుకొని చెక్కేశాడా! నేను అనుకుంటునే ఉన్నాను వాణ్ణి వాడి స్టైలు చూసి ఏంటోరా బాబు దొంగ ఎవ్వడో దొర ఎవ్వడో పోల్చుకోలేని కాలము అన్నాను.

అందుకు ఆ అయ్యారు 'మీరు ఏమిటి అంటున్నారో నాకు అర్థము కావటము లేదు. ఆ భాస్కర్ మీరు ఊహించినలాంటి వాడు కాదు' అన్నాడు.

ఇప్పుడు ఆశ్చర్య పడ్డము మా వంతు అయ్యింది. పేపర్లో నెంబరుపడి మార్కులిస్టులో ఫెయిలయిన విద్యార్థిలా కుమార్ గాడు, పేపర్లో ఫెయిలయి మార్కులిస్టులో పాసయిన విద్యార్థిలా నేను అయ్యాం.

'ఏమిటండి అయ్యారుగారు ఏమిటి మీరనేది' అన్నాము సస్పెన్సు భరించలేక!

మా ఆతృత అర్థము చేసుకున్న ఆ అయ్యారు మా ముందు ఇరవై రోజుల క్రిందటి పేపరుంచాడు, అదిచదివిన నాకు మతిచలించింది


'అయ్యారుగారు ఇది నిజమా! భాస్కర్ చనిపోయాడా! ఎలా సంభవించిందండి? ఈ ఘోరము నెలరోజుల క్రితము మేము వచ్చినప్పుడు అంత హుషారుగా ఉన్న ఆ భాస్కర్‌తో ఆ మృత్యు దేవత ఎలా భాందవ్యము పెంచుకో గలిగిందండి!' అన్నాను.

ఎవరో ఆత్మీయుడు పోయాడనే బాధ కన్నీరు కట్టలు తెగి ప్రవహించింది నాలో. కుమార్ గాడు అయోమయముగా చూస్తున్నాడు. ఆ

అయ్యారు వంక నా వైపు చూడలంటే వాడికి ఆత్మాభిమానము అడ్డొచ్చి ఉంటుంది. మా సంభాషణతో సంబంధము లేని వాడిలా తల వంచుకు కూర్చున్నాడు వాడు.

ఆ భాస్కరుని కాంతి కిరణములలో ఈ ప్రపంచమంతా మేల్కొన్నట్లుగా ఈ భాస్కరుని చావుతో నిరుద్యోగులవుతున్న విద్యావంతులకు చక్కని గుణపాఠము కావాలి వారికి. అప్పులపాలై చదివిస్తున్న కుటుంబాలను పీడించి పై చదువులు చదవాలనే కాంక్ష తగ్గి, స్వశక్తి పై నిలుచోవాలి, ఇంతకాలముగా వారికోసము శ్రమించిన ఆ కుటుంబాలను వారు ఏదో వృత్తి చేపట్టి ఆయిన ఆదుకోవాలి. అప్పుడే భాస్కర్ లాంటివారి ఆత్మకు శాంతి అనిపించింది నా మనస్సులో.

భాస్కర్ ఇంటి అడ్రస్ తీసుకొని వూరెళ్ళాను. వాళ్ళనాన్న నన్ను గురించి తెలుసుకొని బావురు మన్నాడు. 'నా కుమారుని నా చేతులార, నేనే చంపేసుకున్నాను. బాబు! నేనే చంపేశాను. నేను నా బాబును గుమాస్తాగా కుర్చీలో చూడాలనే కోరికతో వస్తున్నానని వాడికి తెలియగానే నేను వాడి ఉద్యోగము చూసి ఆనందము పట్టలేన గుండె జబ్బు వచ్చి పడిపోతానేమో అని వాడు భయపడి, వాడి చెల్లెల్ని నాకు అప్పగించి, వాడి భరువు తీర్చుకొని నా కంటే ముందు వాడే వెళ్ళిపోయాడు బాబు' అని భాస్కర్ చివరి ఉత్తరము నాకు ఇచ్చాడు. అది చదివిన నాకు గొంతు ఎండిపోయింది. ఆ క్షణములో ఆ ముసలాయన కన్నులలో భాస్కర్ రూపాన్ని వెదుకుతు యంత్రంలా నా జేబులోనున్న చిల్లర కాగితాలు తీసి ఆయన చేతులలో పెట్టి నా అసహాయతను తెలుపుకొని వచ్చేసాను.




బనియన్ల తయారీలలో మాదొక
ప్రత్యేకత
అందుకే...
"టిప్ టాప్ బనియన్లు"
నాణ్యమునకు ప్రసిద్ధి చెందియున్నది.
"టిప్ టాప్"
బనియన్లు కొని ధరించి ఆనందించడి.

: తయారించువారు :

**Tip Top Hosiery Mfrs.,**
35-28, Dharapuram Road,
TIRUPUR - 638 604.